# పత్రికా ప్రకటన

తేదీ: 18 ఏప్రిల్ 2026

సంప్రదించండి: contactus@libtech.in | +91 9121180496

సంస్థ: లిబ్‌టెక్ ఇండియా — www.libtech.in

## హామీ నుంచి అనిశ్చితికి: ఏపీలో ఉపాధి హామీ పథకం అమలుపై లిబ్‌టెక్ నివేదిక

ఆంధ్రప్రదేశ్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA) అమలుపై లిబ్‌టెక్ ఇండియా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తాజా 'ట్రాకర్' నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికలో మునుపటి సంవత్సరం (2024-25) డేటా తో పోల్చి ప్రస్తుత స్థితిగతులను సమగ్రంగా విశ్లేషించారు.

2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి కల్పనలో వ్యవస్థాగతమైన క్షీణత నమోదైనట్లు ఈ నివేదిక వెల్లడించింది. డిసెంబర్ 2025 లో MGNREGA రద్దు కావడానికి ముందే ఈ తగ్గుదల ప్రారంభమైనప్పటికీ, కొత్తగా ప్రవేశపెట్టిన వికాస్ భారత్-ఉపాధి మరియు అజీవిక మిషన్ గ్రామీణ్ **(VB-GRAMG)** కు మారే క్రమంలో, చివరి త్రైమాసికంలో ఈ ప్రభావం మరింత తీవ్రమైంది. విధానపరమైన మార్పులు మరియు పరిపాలనాపరమైన అంతరాయాలు క్షేత్రస్థాయిలో ఉపాధి కల్పనకు ఏ విధంగా ఆటంకం కలిగించాయో ఈ విశ్లేషణ సూచిస్తోంది. ప్రత్యేకంగా పేర్కొనని పక్షంలో, ఈ నివేదికలోని విశ్లేషణలన్నీ 2024–25 మరియు 2025–26 ఆర్థిక సంవత్సరాల మధ్య ఏడాది ప్రాతిపదికన (Year-on-Year) జరిగిన డేటా పోలికల ఆధారంగా చేయబడ్డాయి.

### 🔥 ప్రధాన అంశాలు:

**1.** రాష్ట్ర విభజన అనంతరం **(2015–16** నుండి**)** నమోదైన అత్యంత నిరాశాజనకమైన పనితీరు:

2025–26 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో MGNREGA అమలు, రాష్ట్ర విభజన తర్వాత కాలంలోనే అత్యంత నిరాశాజనకమైన స్థాయికి చేరుకుంది. మొత్తం పనిదినాల కల్పన మరియు ప్రతి కుటుంబానికి లభించిన సగటు ఉపాధి వంటి కీలక సూచీలే ఇందుకు నిదర్శనం. అలాగే, కుటుంబాల భాగస్వామ్యం కూడా 2020 తర్వాత అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. (వివరాలకు అనుబంధం 3 మరియు విభాగం 2.2 చూడండి).

**2.** రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధిలో భారీ తగ్గుదల:

2024-25 తో పోలిస్తే మొత్తం పనిదినాల్లో **23.2%** తగ్గుదల నమోదైంది. పనిదినాలు 2,422.84 లక్షల నుండి 1,859.77 లక్షలకు పడిపోయాయి (విభాగం 2.2).

- నమోదైన కుటుంబాల సంఖ్య **6.1%** తగ్గింది (విభాగం 2.1)
- పని పొందిన కుటుంబాల సంఖ్య: **8.6%** తగ్గుదల (విభాగం 2.1)
- ఉపాధి పొందిన కార్మికుల సంఖ్య: **10.1%** తగ్గుదల (విభాగం 2.1)
- కుటుంబ సగటు పనిదినాలు: **16%** తగ్గుదల (విభాగం 2.2)
- 100 రోజుల పని పూర్తి చేసిన కుటుంబాల సంఖ్య **57.6%** మేర భారీగా తగ్గడం ఆందోళనకరం (విభాగం 2.2)

రాష్ట్రంలోని అన్ని **(26)** జిల్లాల్లోనూ పనిదినాలు తగ్గగా, ఎన్టీఆర్ (-46.5%), చిత్తూరు (-38.5%), అన్నమయ్య (-30.9%) జిల్లాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది (విభాగం 2.3)

**3.** విధాన మార్పుల వల్ల పెరిగిన అంతరాయం:

ఏడాది పొడవునా ఉపాధి తగ్గుతూ వచ్చినప్పటికీ, శాత పరంగా (in percentage terms) అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో అత్యధికంగా **59.9%** క్షీణత కనిపించింది. అయితే, సంఖ్యా పరంగా (in absolute terms) పాత పథకాన్ని రద్దు చేసి కొత్త విధానానికి మారే క్రమంలో, జనవరి-మార్చి మధ్య అత్యధికంగా సుమారు **1,70,00,000 (ఒక కోటి డెబ్బై లక్షల)** పనిదినాల నష్టం వాటిల్లింది (విభాగం 2.4).

**4.** వేతనం పెరిగినా తగ్గని ఆదాయ నష్టాలు**:**

ప్రభుత్వం ఉపాధి హామీ వేతనాన్ని **₹300(2024-25)** నుండి ₹**307 (2025-26)** కు పెంచినప్పటికీ, పని దొరకకపోవడం వల్లే కార్మికుల ఆదాయం తగ్గింది**.** (విభాగం 4.1)

- సగటు కుటుంబ ఆదాయం ₹13,190 నుండి ₹11,616కు తగ్గింది (నికర నష్టం ₹1,574) (విభాగం 4.2)
- రాష్ట్రవ్యాప్తంగా మొత్తం వేతన వ్యయం మునుపటి సంవత్సరం తో పోల్చితే **₹1,210** కోట్లు తగ్గింది (విభాగం 4.1).
- మునుపటి సంవత్సరం పనిదినాల స్థాయిలో ఈ సంవత్సరం కూడా కొనసాగి ఉంటే, కుటుంబాలు సగటున **₹2,200** కంటే ఎక్కువ సంపాదించి ఉండేవి. (సెక్షన్ 4.2)

**5.** భారీగా తగ్గిన కార్మిక శక్తి**:**

రాష్ట్రంలో నికరంగా **4.58** లక్షల జాబ్ కార్డులు, **12.33** లక్షల మంది కార్మికులు తొలగించబడ్డారు. జాతీయ స్థాయిలో కార్మికుల సంఖ్య పెరుగుతుంటే, ఏపీలో మాత్రం తగ్గడం గమనార్హం. (విభాగం 3)

**6.** బలహీన వర్గాలపై తీవ్ర ప్రభావం**:**

ఈ ఆదాయ నష్టాన్ని ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలే భరిస్తున్నాయి. మొత్తం ఆదాయ లోటులో సుమారు **40% (₹484** కోట్లు**)** ఈ వర్గాలదే కావడం సామాజిక అసమానతలను సూచిస్తోంది (విభాగం 4.3)

### 🚨 లిబ్‌టెక్ ఇండియా కీలక ఆందోళనలు:

- రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి కల్పన నిరంతరంగా క్షీణించడం.
- ఉద్యోగుల తొలగింపు మరియు పని లభ్యత తగ్గడం.
- కొత్త ఫ్రేమ్‌వర్క్ (VB-GRAMG) అమలులో అనిశ్చితి, అంతరాయాలు.
- కూలి పెరిగినా, పని దినాలు తగ్గడం వల్ల కార్మికుల ఆర్థిక స్థితి దిగజారడం.

### 📢 నివేదిక గురించి:

లిబ్‌టెక్ ఇండియా MGNREGA ట్రాకర్ అనేది క్షేత్రస్థాయి వాస్తవాలు, డేటా ఆధారిత విశ్లేషణల ద్వారా ఉపాధి పోకడలను వెల్లడిస్తుంది. పౌర సమాజం, పాత్రికేయులు మరియు విధాన నిర్ణేతలకు ఇది ఒక ప్రామాణిక వనరుగా ఉపయోగపడుతుంది.

పూర్తి నివేదిక కోసం ఇక్కడ క్లిక్ చేయండి**:** [లింక్]